# ప్రజాపాలన

సోమవారం,
అక్టోబర్ 29-2018
పేజీలు:8

## అమరావతి ప్లస్

కృష్ణా, గుంటూరు , ప్రకాశం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,విశాఖ,విజయనగరం,శ్రీకాకుళం,నెల్లూరు,కర్నూలు,కడప,చిత్తూరు,అనంతపురం


## జగన్ ఏదో ఒకరోజు
# సీఎం అవుతారు

- నేను ఏ పార్టీకీ చెందిన వాడిని కాదు: శివాజీ
- ప్రత్యేక హోదా సాధనే నా లక్ష్యం
- గతంలో చంద్రబాబును కూడా విమర్శించా



**అమరావతి (ప్రజాపాలన):**'ఆపరేషన్ గరుడ' పేరుతో చాలా ఫేమస్ అయిన నటుడు శివాజీ ఓ ఛానల్‌లో జరిగిన చర్చా కార్యక్రమంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇప్పటి వరకూ ఆయన టీడీపీకి అనుకూలంగా మాట్లాడు తున్నారని.. టీడీపీ చెప్పినట్టు నడుచుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తు తున్న నేపథ్యంలో ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ప్రజల కోసం జగన్ చాలా కష్టపడుతున్నారని.. ఏదో ఒక రోజు ఆయన సీఎం అవుతారని శివాజీ పేర్కొన్నారు.ఏపీకి ప్రత్యేక హోదా సాధనే తన లక్ష్యమన్న శివాజీ, తాను ఏ పార్టీకి చెందినవాడిని కానన్నారు. గతంలో తాను సీఎం చంద్రబాబును కూడా విమర్శించానన్నారు. ఆ సమయంలో వైసీపీ నేతలు తనను సంప్రదించారని, తమతో కలసి రావాలని అడిగారని వెల్లడించారు. వైసీపీలో ఎప్పుడూ దూషణలకు పాల్పడేవారిని పక్కనబెట్టి.. బుగ్గన రాజేందర్ రెడ్డి వంటి వారితో మాట్లాడిస్తే పార్టీకి ప్రయోజనం చేకూరుతుందని ఆ సందర్భంగా వారికి సూచించానని శివాజీ పేర్కొన్నారు.

## 'ప్రభుత్వ పెద్దల సహకారంతోనే
# జగన్‌పై హత్యాయత్నం'



న్యూఢిల్లీ : ఏపీ ప్రభుత్వ పెద్దల సహకారంతోనే తమ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై హత్యాయత్నం జరిగిందని వైఎస్సార్‌సీపీ మాజీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. వైఎస్ జగన్‌పై జరిగిన హత్యాయత్నం ఘటనకు సంబంధించి కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌లను కలిసేందుకు ఢిల్లీకి వెళ్లిన వైఎస్సార్‌సీపీ నేతలు.. ఏపీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌పై జరిగింది ముమ్మాటికీ హత్యాయత్నమేనని రిమాండ్ రిపోర్ట్‌లో తేటతెల్లమైందన్నారు. ఇది ప్రభుత్వ పెద్దల సహకారంతోనే జరిగిందనడానికి చాలా కారణాలున్నాయని తెలిపారు. నిందితుడు శ్రీనివాస్ విశాఖ ఎయిర్‌పోర్టులోని క్యాంటీన్‌లో పని చేస్తున్నాడని, అది టీడీపీకి చెందిన వ్యక్తి చేతుల్లోనే ఉందనే విషయాన్ని సుబ్బారెడ్డి మరోసారి స్పష్టం చేశారు.'రిమాండ్ రిపోర్ట్‌తో సగం వాస్తవాలు బయటకొచ్చాయి. సెల్ఫీ నెపంతో నిందితుడు శ్రీనివాస్.. వైఎస్ జగన్‌పై హత్యాయత్నం చేశాడు. అదృష్టావశాత్తు వైఎస్ జగన్ పక్కకు తప్పుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సీఎం చంద్రబాబు హత్యా రాజకీయాలకు పాల్పడుతున్నారు. శ్రీనివాస్‌కు చంద్రబాబు ప్రభుత్వం రెండు ఇళ్లు మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ విచారణపై మాకు నమ్మకం లేదు. రాష్ట్రపతి, కేంద్ర హోంమంత్రిని కలిసి ఫిర్యాదు చేస్తాం. హత్యాయత్నంపై థర్డ్ పార్టీ విచారణ జరిపించాలి. నిందితులు ఎంతటివారైనా శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలి' అని సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు.మరో వైఎస్సార్‌సీపీ నేత మేకపాటి రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. 'వైఎస్ జగన్‌పై జరిగిన హత్యాయత్నంపై న్యాయ విచారణ జరిపించాలి. టీడీపీ ప్రభుత్వ ప్రోద్భలంతోనే జగన్‌పై హత్యాయత్నం. వైఎస్ జగన్ ఆరోగ్యంపై ఆరా తీయాల్సిన చంద్రబాబు.. తప్పుడు ఆరోపణలు చేయడం ఎంతవరకు సబబు. వైఎస్ జగన్‌ను అంతమొందిస్తే ఎదురుండదని కుట్ర పన్నారు. పరామర్శించకుండా విమర్శలు చేస్తున్నారు. టీడీపీ నేతల వ్యాఖ్యలను రాష్ట్ర ప్రజలంతా ఛీ కొడుతున్నారు.

# ఆరోజు జరిగిన ఘోరం తెలియదా?

- వైఎస్ హయాంలో జరిగిన దారుణం గుర్తులేదా?
- నా భర్తను పట్టపగలే హత్య చేయించారు
- సీఎం చంద్రబాబుపై ఆరోపణలు తగదు

వైసీపీ అధినేత జగన్ పై దాడికి, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధమేంటి? అని ఏపీ మంత్రి పరిటాల సునీత ప్రశ్నించారు. ఈరోజు ఆమె మీడియాతో మాట్లాడుతూ, జగన్ పై దాడి ఘటన విషయమై ఆ పార్టీ నేతలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబుపై ఆరోపణలు చేయడాన్ని ఆమె ఖండించారు.



ఈ సందర్భంగా తన భర్త పరిటాల రవి హత్య ఘటన గురించి ఆమె ప్రస్తావించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు తన భర్తను పట్టపగలే పోలీస్ స్టేషన్ దగ్గరే హత్య చేయించారని, ఇప్పుడు టీవీల్లో మాట్లాడే వ్యక్తులకు ఆరోజు జరిగిన ఘోరం తెలియదా? అని ప్రశ్నించారు. తన భర్త హత్యకు గురైనప్పుడు తమ కుటుంబాన్ని ఆదుకున్నది చంద్రబాబు ఒక్కరేనన్న విషయాన్ని ఆమె గుర్తుచేసుకున్నారు. జగన్ పై దాడి ఘటనను ఖండించిన సునీత, డ్రామాలు ఆడితే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పరోక్షంగా వైసీపీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

# జగన్ ట్రేడ్ మార్క్ ట్రిక్: లోకేష్



న్యూఢిల్లీ/అమరావతి: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ పైన దాడి చేసిన వ్యక్తి తెలుగుదేశం పార్టీ కార్యకర్తేనని వైసీపీ నేతలు ఢిల్లీలో మాట్లాడటంపై మంత్రి నారా లోకేష్ కౌంటర్ ఇచ్చారు. వైసీపీ ట్రేడ్ మార్క్ మార్ఫింగ్ ట్రిక్ మరోసారి బహిర్గతమైందని ఎద్దేవా చేశారు.ఒప్పుకునే ధైర్యం లేని వ్యక్తి జగన్ దాడి చేసింది తన అభిమానే అనే ఒప్పుకునే ధైర్యం లేని నాయకుడు జగన్ అని చెప్పారు. తన అభిమానిని టీడీపీ కార్యకర్తగా చెబుతూ చీప్ఫోటోషాప్ గిమ్మిక్కులు చేస్తున్నారన్నారు. ఇంత నీచ రాజకీయం చేసే వ్యక్తి జగన్ తప్ప మరో వ్యక్తి ఉండరని చెప్పారు జగన్ కుడివైపు తిరగకుంటే చనిపోయేవాడని పోలీసుల రిపోర్ట్ అంతకు ముందు, వైసీపీ నేత వరప్రసాద్ ఢిల్లీలో మాట్లాడారు. పరిస్థితి చూస్తుంటే ఇది హత్యాప్రయత్నమని, జగన్ కుడివైపుకు తిరగకుంటే చనిపోయేవాడని కూడా పోలీసుల రిమాండ్ రిపోర్టులో తేలిందని తిరుపతి మాజీ ఎంపీ, వైసీపీ నేత వరప్రసాద అన్నారు. తమకు న్యాయవిచారణ జరగాలని, అన్ని విషయాలు బయటకు రావాలన్నారు. అసలు అతనిని ఉద్యోగంలో ఎలా పెట్టుకున్నారు ప్రజా సంకల్ప యాత్రలో జగన్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నందున జగన్ సీఎం కాకుండా చేసే ఉద్దేశ్యంతో చంద్రబాబు చేశారని వరప్రసాద్ అన్నారు. ఈ దాడి వెనుక చంద్రబాబు లేకుంటే దానిని ఖండించవలసి ఉండెనని చెప్పారు. టీడీపీ వ్యక్తి అతనికి విమానాశ్రయంలోకి ఎంట్రీ పాస్ ఇప్పించి, ఉద్యోగంలో ఎలా పెట్టుకున్నాడో చెప్పాలని ప్రశ్నించారు. శివాజీ అల్లకల్లోలంపై విచారణ ఏది.. ఈ ప్రశ్నలకు జవాబేది ఓ కుర్రాడు పబ్లిసిటీ కోసం చేశాడని టీడీపీ నేతలు చెప్పారని, ఇప్పుడు తేలుకుట్టిన దొంగల్లా పక్కకు తప్పుకున్నారని మరో వైసీపీ నేత ఉమ్మారెడ్డి అన్నారు. ఆపరేషన్ గరుడ గురించి టీడీపీ నేతలు మాట్లాడుతున్నారని, మరి దానిపై ఎందుకు విచారణ జరిపించడం లేదని ప్రశ్నించారు. హీరో శివాజీ దేని ఆధారంగా ఈ వివరాలు ఇస్తున్నాడో చంద్రబాబు ప్రభుత్వం విచారణ చేయవద్దా అని ప్రశ్నించారు.

## స్నేహ మ్యాక్స్ సెంట్రల్
# లీడర్స్ అవగాహన కార్యక్రమం

8లో

# అధికలోడు ఊక లారీలతో నిత్యం ట్రాఫిక్ జామ్

## ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



రేపల్లె ప్రజాపాలన - అధిక లోడుతో ఊక లారీలు పట్టణములో వేళాపాళా లేకుండా వెళుతూ ఉండటంతో నిత్యం ఓల్డ్‌టౌన్ అంకమ్మచెట్టు వద్ద పెద్దపోస్టాఫీసు, రింగురోడ్డు, పేటేరు రోడ్డు, ప్రాంతాలలో నిత్యం ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహన చోదకులు, పాదచారులు పలుఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఈ ఊక లారీల వలన ఎదురుగా వస్తున్న వాహనాలు బస్సులు, ద్విచక్రవాహన దారులు గంటలకొద్ది నిలిచియుండటంతో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ఉదయం 8 గంటలలోపు పట్టణములో ప్రవేశించాల్సివుంది. అటువంటిది ఎప్పుడుపడితే అప్పుడు వేళాపాళా లేకుండా ప్రతి రోజు పట్టణములో ఊకలారీలు ప్రయాణిస్తు ఉండటంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగడమే కాకుండా కొన్ని చోట్ల విద్యుత్ తీగలకు అధిక లోడుతో ఉన్న ఊక లారీలు తగిలి ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. అంతేకాకుండా మండలములోని మోర్లవారిపాలెం, వేజళ్లవారిలంక, కారుమూరు మీదుగా వెళ్ళే లారీలు అధికలోడుతో వెళుతూ ఉండటంతో క్రిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు తగిలి పలుమార్లు తెగిపోయి నిప్పురవ్వలు వస్తున్నాయని ఆయా గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీని కారణంగా ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ రేపల్లె పోలీసు అధికారులకు ఆదేశాలు జారీచేయాలని ఆయా గ్రామ ప్రజలు ప్రజావాణిలో తహశీల్దారుకు ఫిర్యాదు చేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. పోలీసులు కూడా అధిక లోడుతో వెళుతున్న ఊకలారీలను ఆపి వారిపై చలానాలు వ్రాయడమే కానీ, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న లారీ యజమానులపై చర్యలు తీసుకొన్న దాఖలాలు లేకుండా పోయాయని ప్రజలు విమర్శిస్తున్నారు.

## రేపల్లె సబ్‌కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నియమించరూ ?

### రెండు సంవత్సరాలు కాలందాటినా పి.పి. నియామకం జాప్యంపట్ల అసహనం చెందుతున్న న్యాయవాదులు

రేపల్లె ప్రజాపాలన - రేపల్లె సబ్‌కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పి.పి.) పదవీకాలం పూర్తి అయి రెండున్నర సంవత్సరాలు గడచినప్పటికీ నేటికి నియామకం జరుగకపోవడంతో ఇటు న్యాయవాదులు అటు కక్షిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. క్రిమినల్ కేసులు, బాధితుల తరపున వాదించుటకు గాను పి.పి. నియామకం కొరకు 2016 జూన్ మాసములో ప్రభుత్వము జి.వో. జారీచేసింది. సదరు జి.వో. ప్రకారము రేపల్లె సబ్‌కోర్టువారు సీనియారిటీ, అనుభవము, సామాజిక అంశాలను పరిశీలించి 5గురు న్యాయవాదుల ప్యానల్‌ను ప్రభుత్వానికి సంవత్సరం క్రితమే పంపింది. అయినప్పటికీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నియామకం నేటివరకు జరుగకపోవడం పట్ల న్యాయవాదులు తీవ్ర అసంతృప్తి వ్యక్త పరుస్తున్నారు.

## ప్రసన్నాంజనేయ ఆలయంలో అపచారం

కంచికచర్ల18అక్టోబర్ ప్రజాపాలన:కంచిక చర్ల మండలం కీసర గ్రామంలో వేంచేసియు న్న ప్రసన్నాంజనేయ స్వామి సన్నిధానంలో అపచారం చోటుచేసుకున్నది.సేకరించిన వి వరాల మేరకు స్వామివారికి అలంకరించిన దుస్తులు ప్రమాదవశాత్తూ కాలిపోయి నాలు గు రోజులు అయినప్పటికీ పట్టించుకోని గు డిపాలక వర్గం.ఈ గుడికి ఆదాయం మెండు గానే ఉన్నది.అయినప్పటికీ పాలకవర్గ స భ్యులమధ్య ఉన్న వివాదాల కారణంగా అ టు పక్కకి కన్నెత్తి చూడని పాలకవర్గ సభ్యు లు.ఇంత అపచారం జరిగిన సంప్రోక్షణకు ఎ వరు ముందుకు రావటం లేదని భక్తుల ఆ వేదనచెందుతున్నారు.కావున దేవాదాయ శాఖ అధికారులు తక్షణమే స్పందించి ఆల య సంప్రోక్షణ నిత్య కైంకర్యాలు యధావిధి గా జరిగేలా చూడాలని భక్తులు కోరుకుం టున్నారు.

## బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మహాసభలు



కంచికచర్ల28అక్టోబర్.ప్రజాపాలన:బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కంచికచర్ల వీరులపా డు మండలాలు, పెయింటర్ వర్కర్స్ రెండో మహాసభలు కంచికచర్ల మార్కెట్ యార్డ్ లో జరిగింది.ఈ మహాసభకుక ృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి హ రి క ృష్ణారెడ్డి,సి.ఐ.టి.యు జిల్లా నాయకులు చనుమోలు సైదులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సమావేశంలో కంచికచర్ల వీరులపాడు మండలాల సంభదించిన క మిటీలు ఏర్పాటు చేశారు.క ృష్ణాజిల్లా బిల్డిం గ్ వర్కర్స్ యూనియన్ పెయింటర్స్ కంచిక చర్ల మండల కమిటీ అధ్యక్షుడిగా నాగవర పు వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షుడిగా ఇనప నురి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా ఎస్ కే బాజీ సహాయ కార్యదర్శిగా ప్రతాప రెడ్డి కోశాదికారిగా శరాబంది మరియు వీరులపాడు మండల కమిటీ అధ్యక్షుడిగా వింత. శ్రీనివాసరెడ్డి ఉపాధ్యక్షుడిగా వాంకు దోత్.బాలాజి రామక ృష్ణ ప్రధాన కార్యదర్శి గా దేవకుమార్ సహాయ కార్యదర్శిగా పెరు మాళ్లపల్లి సురేష్ కంభంపాటి వెంకటేశ్వర్లు కోశాధికారిగా ఇస్లావత్ సైదానాయక్ ఏక గ్రీవంగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మండలం బిల్డింగ్ వర్కర్స్ యూని యన్ అధ్యక్షులు సయ్యద్ కాశం వీరులపా డు మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎస్కే కాజా పేరా కంచికచర్ల వీ రులపాడు మండల పెయింటర్ వర్కర్స్ పాల్గొన్నారు.

## షేర్ మహ్మద్ పేట ఆటోనగర్ ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే

షేర్ మహ్మద్ పేట-28అక్టోబర్18(ప్రజాపాలన):జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట క్రాస్ రోడ్డు లో గల ప్రజలు అక్కడ ఉన్నటువంటి వాటర్ ప్రాబ్లమ్ మరియు సిసి రోడ్లు వేయాలని ప్రజలు శాసన సభ్యులు శ్రీరాం.రాజగోపాల్(తాతయ్య) ని కోరటం జరిగింది.యం.యల్.ఏ శ్రీరాం.రాజగోపాల్(తాతయ్య) తప్పకుండా ఆ ప్రాంతానికి సిసి రోడ్లు వాటర్ ప్రాబ్లమ్ తీరుస్తామని హామీ ఇచ్చారు.

## గ్రామదర్శిని కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



శనగపాడు-28అక్టోబర్18(ప్రజాపాలన):పెనుగంచిప్రోలు మండలం శనగపాడు వెంగనాయకునిపాలెం గ్రామాలలో గ్రామదర్శిని గ్రామ వికాసం కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీరాం.రాజగోపాల్(తాతయ్య) పాల్గొన్నారు.గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకొని అధికారులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరిస్తున్నారు.ఈ కార్య క్రమంలో చింతల సీతారామయ్య వెల్లి శ్రీను చెరుకూరి శివరాం బలుగూరి లక్ష్మయ్య చెన్నుబోయిన నరసింహారావు గుమ్మా కృష్ణమూర్తి తాళ్ళ పిచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన ప్రత్యేక అధికారి

ప్రజాపాలన న్యూస్ కురిచేడు 28.10.2018: స్థానిక పంచాయితీ ఎన్నికలు నిర్వహించమని సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు అధికారులు ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లపై దృష్టి సారించారు. అందులో భాగంగా కురిచేడు మండలంలోని పోలింగ్ కేంద్రాలను తేది 28.10.2018 ఆదివారం నాడు దరిశి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నరసింహనాయక్ తనిఖీ చేశారు. ఈకార్యక్రమంలో ఆయన కురిచేడు మరియు బోధనంపాడు గ్రామాలలోని బూత్‌లను పరిశీలించారు. అలాగే బి.ఎల్.ఒ.ల పనితీరును పరిశీలించారు. అలాగే ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా కురిచేడు మండలంలో ఇప్పటి వరకు వచ్చిన ఫారం -6 దరఖాస్తులు 1335, ఫారం -7 దరఖాస్తులు 300, ఫారం - 8 దరఖాస్తులు 150 వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దారు ఎ. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ నెల 31 వరకు కొత్త ఓట్లు నమోదు చేసుకోవడం, ఓట్లలో సవరణలు చేర్పులు, మార్పులు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఒ. వెంకటేశ్వర్లు, బి.ఎల్.ఒ.లు రత్తాలు లక్ష్మీలు పాల్గొన్నారు.

### నిరుద్యోగులకు ఉచిత శిక్షణనిచ్చి

# ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం-సౌభాగ్య రాణి

- నవంబర్ నుంచి స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు ప్రారంభం
- రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు సువర్ణవకాశం



విజయవాడ:రాష్ట్రములోనున్న నిరుద్యోగులకు అంతర్జాతీయ నిపుణులతో ఉచిత నైపుణ్య శిక్షణనిచ్చి ఉపాధి అవకాశాలు కలుగజేస్తున్నామని సింక్రో సర్వ్ నిర్వాహకులు సౌభాగ్య రాణి పల్లెం తెలిపారు. మాచవరం డౌన్ పడమలరేవు వద్దనున్న నియోన్ ప్లాజా సింక్రో సర్వ్ ఆవరణలో విలేకరుల సమావేశం జరిపారు.ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగుల సంఖ్య బాగా పెరిగిపోతున్నారని ఉపాధి అవకాశాలు లేక కొంత మంది నిరుద్యోగులు బ్రతకటానికి ఏవో చిన్న చిన్న ఉద్యోగాలు చేసి జీవనం సాగిస్తూ ఆర్థిక ఇబ్బందులలో కూరుకుపోతున్నారన్నారు.ఈ విషయమై తమ సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు అత్యుత్తమ శిక్షణను పూర్తి ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్, సింగపూర్ సింక్రో స్కిల్స్ ద్వారా వివిధ రంగాలలో శిక్షణను అందిస్తున్నామని ఈ శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు జాతీయ,అంతర్జాతీయ కంపెనీలలో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. నవంబర్ 2నుంచి తమ సంస్థ ఆధ్వర్యంలో అర్హులైన వారికి 30రోజుల నుంచి 55 రోజుల వరకు ఉచిత శిక్షణ ఇంకా ఉచిత ఆహారంతో పాటు ఉచిత వసతి కూడా కల్పిస్తున్నామన్నారు. ఈ శిక్షణ నిరుద్యోగులకు సువర్ణవకాశమని 18సంవత్సరాల నుండి 35సంవత్సరాల వరకు ఈ శిక్షణ తీసుకోవచ్చని వివరాలకు 9550853636, 9550833636, 8500205566 నెంబర్లకు సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చన్నారు.

# కనిపిస్తే ... కరిగిపోతా!



ఫ్రెండ్స్! ఎలా ఉన్నారూ! 'ఎవరిది? ఎప్పుడూ చూసినట్లు లేదు. ఏదో పెద్ద తెలుసున్నట్లు మాట్లాడేస్తోంది' అనుకుంటున్నారా! ఏం చెప్పమంటార్లేండి. ఇలా ధైర్యంగా మీ పేజీలోకైతే రాగలిగా. కానీ నిజ్జంగా అయితే నేను నీటి ఉపరితలం వైపే రాలేను. నా రూపం మీకెవ్వరికీ చూపలేను. ఎందుకంటే?

చిత్రంగా ఉన్న నేను సముద్రాల లో...తుల్లో ఉంటా. అంటే అఖాతాల్లో మరి.

– అందుకే ఇప్పటి వరకు ఎవరికీ నేనేంటో తెలీదు.

–అయితే స్నెయిల్ ఫిష్‌ల్లో నేనో కొత్తరకం దాన్నని ఈ మధ్యే మీ శాస్త్రవేత్తలు గుర్తించారు.

– యూకేలో న్యూకాస్టల్ విశ్వవిద్యాలయం అని ఒకటుందట. మొన్నెప్పుడో అక్కడి పరిశోధకులు కొందరు పసిఫిక్ మహా సముద్రంలో నన్ను గుర్తించారు. వాళ్లు కెమెరాలు, లైట్లతో ఉన్న ఓ పరికరాన్ని సముద్రంలో పడేశారు. దానికో ఎర చేపను తగిలించారు.

– ఎక్కడంటే అటకామా అఖాతంలో. పెరూ దేశం దగ్గర్లో.

– ఆ పరికరం నేనున్న అఖాతంలో అడుగుకు చేరుకుంది. తినేందుకు ఆహారం కనిపించేసరికి పరుగుపరుగున అక్కడికెళ్లానా? మీ వాళ్ల కెమెరా కంటబడ్డాను.

– ఇదేదో కొత్త చేపలాగుందనుకుని నా మీద పరిశోధనలు చేసేశారు. నన్ను స్కాన్ చేసి ఎముకలు, లోపలి అవయవాల నిర్మాణాన్ని చూశారు.

– అప్పుడు మా విషయాలు తెలిసి ఆశ్చర్యపోయారు. ఎందుకంటే మేం అంత లోతున మాత్రమే ఉండగలిగే జీవులం. అక్కడ కారుచీకటి. ఇంకా నీటిలో విపరీతమైన ఒత్తిడి. వాతావరణం చాలా ప్రత్యేకంగా ఉంటుంది. ఆ నీటి ఒత్తిడిలో మీరు ఉండనే ఉండలేరు. అలాంటి చోట మేం ఉంటాం.

– అందుకు తగ్గట్టే మా శరీర నిర్మాణం ఉంటుంది. ఎముక బలంగా ఉంటుంది. శరీరం కాస్త పారదర్శకంగా ఉంటుంది. వెలుగు పడితే లోపలి అవయవాలు కనబడుతూ ఉంటాయి.

– అంత ఒత్తిడిలో మాత్రమే నిలవగలిగిన శరీర నిర్మాణం మాది. అదే పైపైపునకు వచ్చేకొద్దీ మా శరీరం మెత్తబడిపోతుంది. జల్లీలా మారి కొద్ది కొద్దిగా కరిగిపోతుంది. చివరికి మాకు చచ్చే చావు తీసుకొస్తుంది.

– అందుకే మేం పైకి రాం. మీకు కనబడం. అదన్నమాట మా రహస్యం.

అటకామా అఖాతం

– ఇది దక్షిణ అమెరికా భూ ఫలకానికి దగ్గరగా ఉంటుంది.

– దీన్నే పెరూ, చిలీ అఖాతం అనీ అంటారు. ఈ రెండు దేశాల దగ్గర్లో ఉండటంతో దీనికీ పేరొచ్చింది.

– సముద్ర మట్టానికి దాదాపు 26,460 అడుగుల లోతు వరకూ ఉంది. అంటే ఇంచుమించు 25వేల ఈఫిల్ టవర్లను ఒకదాని కింద ఒకటి అతికించుకుంటూ పోతే ఎంత ఉంటుందో అంత లోతు!

# చిన్ని

## మూడు గుండెల మొనగాడు





ప్రాణులన్నిటికీ ఒకటే గుండె ఉంటుందని తెలుసు! కానీ మూడు గుండెలున్న జీవి గురించి ఎప్పుడైనా విన్నారా? దాని రక్తం కూడా ఎరుపు రంగులో కాకుండా నీలం రంగులో ఉంటుంది. దాని ఒంట్లో ఒక్క ఎముక కూడా ఉండదు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ప్రత్యేకతలు ఆక్టోపస్ సొంతం.

ఆక్టోపస్.... పొడవైన చేతులతో నీళ్లలో ఈదుతూ వెళుతుంది. సముద్రపు లోతుల్లో ఎక్కువగా ఉండే ఈ జీవిలో ఎన్నో ప్రత్యేకతలున్నాయి.

ఆక్టోపసకు మూడు గుండెలుంటాయి. ఒకటి పెద్దగా ఉంటే, మిగతా రెండు గుండెలు చిన్నగా ఉంటాయి. రెండు గుండెలు మొప్పల్లోకి రక్తాన్ని సరఫరా చేస్తుంటాయి. మూడో గుండె శరీర అవయవాల్లోకి రక్తం సరఫరా అయ్యేలా చూస్తుంది.

ఆక్టోపస్ చేతులు మెదడు మాదిరిగా పనిచేస్తాయి. వాటి చేతుల్లో న్యూరాన్‌లు ఉంటాయి.

ఆక్టోపస్ ఒకరకమైన ద్రవాన్ని స్రవిస్తుంది. తనను తాను రక్షించుకోవడానికే అలా చేస్తుంది. అంతేకాకుండా ఆ ద్రవం శత్రువులకు హాని చేస్తుంది. అందులో టైరోసినేస్ అనే మిశ్రమం ఉంటుంది. శత్రువులకు కళ్లు కనిపించకుండా చేస్తుంది.

రక్తం అంటే ఎరుపు రంగు గుర్తొస్తుంది. కానీ ఆక్టోపస్‌ల రక్తం నీలం రంగులో ఉంటుంది. సముద్రపు లోతుల్లో జీవించడానికి అనువుగా వాటి రక్తంలో కాపర్ శాతం ఎక్కువ ఉంటుంది. కాపర్ ఎక్కువగా ఉండటం వల్ల నీటి ఉష్ణోగ్రత అతి తక్కువగా ఉన్న చోట కూడా రక్తంలో ఆక్సిజన్ రవాణా మెరుగ్గా జరుగుతుంది.

దక్షిణాఫ్రికా ప్రజలు ఆక్టోపసను ఆహారంగా తీసుకుంటారు. ఉత్తరాసియా, స్పెయిన్, గ్రీస్ దేశాల్లో ఆక్టోపస్ పాపులర్ ఫుడ్‌గా పేరుగాంచింది.

బ్లూ రింగ్ ఆక్టోపస్ కొరికితే మనిషి కొన్ని నిమిషాల్లోనే చనిపోతాడు. దానికి విషానికి అంతటి శక్తి ఉంటుంది.

ఆక్టోపస్‌ల జీవితకాలం చాలా తక్కువ. వీటి మెదడు పక్షుల మెదడు కన్నా పెద్దగా ఉంటుంది. రొయ్యలు, ఎండ్రకాయలను ఆక్టోపస్‌లు ఆహారంగా తీసుకుంటాయి.

ఆక్టోపస్ తన చుట్టూ ఉండే వస్తువులను అనుకరిస్తుంది. పరిస్థితులను, చుట్టూ ఉన్న వాతావరణాన్ని బట్టి గోధుమ, బూడిద, గులాబీ, నీలం, ఆకుపచ్చ రంగుల్లోకి మారగలదు.

ఆడ ఆక్టోపస్‌తో జతకట్టిన తరువాత మగ ఆక్టోపస్ కొన్ని నెలల్లోనే చనిపోతుంది. గుడ్లను పొదిగే బాధ్యతను ఆడ ఆక్టోపస్ చూసుకుంటుంది.

అతి పెద్ద ఆక్టోపస్ చేతులు 11 అడుగుల పొడవు ఉంటాయని గుర్తించారు.

ఆక్టోపస్ 4 లక్షల గుడ్లు పెడుతుంది. వాటిని జాగ్రత్తగా కాపాడుతుంది. అయితే కొన్ని రకాల జాతుల్లో అవి ఒక శాతానికి మించి బతకడం లేదని పరిశోధనల్లో వెల్లడయింది.



# మర్రిచెట్టు

ఒక నది ఒడ్డున ఒక మర్రి చెట్టు ఉండేది. ఆ మర్రి చెట్టు చాలా కొమ్మలతో విస్తరించి ఉండేది. దానికి గర్వం ఎక్కువ. అందరికంటే నేనే గొప్ప అనుకుంటూ ఉండేది. దాని పక్కగా ప్రవహిస్తున్న నదిలోని చిన్న నాచు మొక్కలు నీటిపైకి తలలు పెట్టి ఆనందంగా ఊయల ఊగుతున్నాయి. వాటిని చూసి మర్రి చెట్టు ఇలా అంది. మీరు బలహీనులు. నేను గొప్పదాన్ని కాబట్టి ప్రతిరోజూ మీరు నాకు తలొంచి నమస్కారం చెయ్యాలంది.

నువ్వు గొప్పదానివే కావచ్చుగానీ ఎవరి ప్రత్యేకత వారికుంటుంది. మేము నీకు తలొంచలేం అని చెప్పాయి. ఆలోపుగానే పెద్ద గాలి వచ్చింది. నాచుమొక్కలు ఆ గాలికి తలలు వాలుస్తూ నీటిలోకి పడిపోయాయి. కానీ మర్రి చెట్టు మాత్రం అలాగే ఉంది.

అప్పుడది మరింత గర్వంగా మీరు ఇంత చిన్న గాలికే నిలబడలేకపోయారు. చూడండి నేనెంత బలంగా నిలబడ గలిగానో అదీ నా గొప్పదనం. అంటూ మాట్లాడింది. ఆలోపే గాలి భీకరంగా మారింది. ఆ పెద్ద గాలికి మర్రిచెట్టు కూకటి వేళ్లతో సహా నదిలోకి కూలిపోయింది. నాచు మొక్కలు మాత్రం అలాగే ఉన్నాయి. బలం బలహీనతలు పరిస్థితిని బట్టి మారిపోతుంటాయి. అనువైన చోట మనమే బలవంతులం అయినా గర్వం వద్దు అనుకుంటూ మర్రి చెట్టు తలవాల్చింది.

## దారులు వెతకండి!




## రంగులు అద్దండి



# ఉచిత మెగా కంటి వైద్యశిబిరం





వినుకొండ: శివశక్తి ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేయటం ఆనందంగా ఉందని శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ జీ.వి.లీలావతి, జిల్లా టిడిపి అధ్యక్షులు ఎమ్మెల్యే జీ.వి.ఆంజనేయులు అన్నారు. వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం నందు ఆదివారం నిర్వహించిన మెగా కంటి వైద్యశిబిరానికి ఫౌండేషన్ మేనేజర్ జీ.వి.రమణ అధ్యక్షత వహించగా వారు ఇరువురితో పాటు జిల్లా మైనార్టీ సెల్ నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జన్మభూమి రుణం తీర్చుకునేందుకే రాజకీయాలలోకి వచ్చానని, కేవలం ఫౌండేషన్ ద్వారా అయితే వెనుకబడిన ప్రాంతమైన వినుకొండ నియోజకవర్గ ప్రజలకు న్యాయం చేయలేనన్న తలంపుతో రాజకీయాల ద్వారా అయితే పేదలకు సిసి రోడ్లు, డ్రైనేజిలు, ఇళ్ళు, పించన్‌లు వంటి అనేక సంక్షేమఫలాలు అందించవచ్చునన్న ఆకాంక్షతోనే ఎమ్మెల్యేగా పోటీచేయగా వినుకొండ ప్రాంత వాసులు తన కుటుంబాన్ని ఆదరించి రెండు పర్యాయాలు అత్యధిక మెజార్టీతో గెలింపించారని, వీరి ప్రేమ, ఆదరాభిమానాల కారణంగా సిఎం చంద్రబాబు నాయుడు తనను పిలిచి రెండు సార్లు జిల్లా పదవిని కట్టబెట్టారని, ఈ ప్రాంత వాసుల రుణం తన జీవితాంతం సేవ చేసినా తీర్చుకోలేనని ఎమ్మెల్యే జీ.వి. అన్నారు. ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను రాజకీయ లబ్దికోసం ప్రతిపక్షనేత విమర్శలు చేస్తున్నారని, అటువంటివి మానుకొని ఇప్పటికైనా తనుకూడా ప్రజలకు సేవ చేస్తే అభినందిస్తామన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులు, శంకర కంటి వైద్యశాల వైద్యులు, ఫౌండేషన్ సిబ్బంది, గుంటూరు, ప్రకాశం జిల్లాల నుండి వచ్చిన ప్రజలుపాల్గొన్నారు.

## ఇంటి పనిమనిషే దొంగగా గుర్తించిన పోలీసులు



బాపట్ల అర్బన్ (ప్రజాపాలన): ఇళ్లలో పనిచేయడానికి వచ్చే పని మనిషి దొంగతనం చేస్తుందని ఎవరు ఉహించలేకపోయారు. కానీ బాపట్లలో ఈ సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే డీఎస్పీ గంగాధరం కథనం ప్రకారం గత జూన్ నెలలో భావన అపార్ట్మెంట్ లో నివాసం ఉంటున్న శివ భాస్కర్ తన నగలు కనబడట్లేదని పోలీసులకు తెలిపి కేస్ పెట్టారన్నారు. తాము కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తూ ఉండగా అక్టోబర్26 న అదే అపార్ట్మెంట్ లో హరి ప్రసాద్, శ్రీనివాసరావు ఇళ్లలో కూడా బంగారం, వెండి ఆభరణాలు పోయాయని రిపోర్ట్ వచ్చిందన్నారు. అదే తనువుగా కేస్ దర్యాప్తు ముమ్మరం చేసి ఆ ఇళ్లలో పనిచేస్తున్న సర్వెంట్ పిన్నిబోయిన శ్రీదేవి ఆమె భర్త శ్రీనివాసరావు ల పై అనుమాన కోణంలో విచారణ జరిపి, ఆమెకు పరిచయం ఉన్న వేటపాలెంకు చెందిన రాజేంద్రప్రసాద్, ప్రసాద్ నగరం అనే వారితో కలిసి ఈ నేరాలు చేసినట్లు వెల్లడించిందన్నారు. అక్టోబర్27 సాయంత్రం సమయంలో చీరాలలో వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి దొంగిలించిన సొత్తును సుమారు 13 లక్షల 10 వేల 150 రూపాయలు విలువ గల బంగారు ఆభరణాలు, 60 వేలు విలువ గల 2 కేజీల వెండి ఆభరణాలు స్వాదినపర్చుకొన్నామని తెలిపారు. అలాగే నింధితులను అదుపులోకి తీసుకున్నామన్నారు. చాకచక్యంగా కేస్ ను ఛేదించిన సిఐ వినయ్ కుమార్, ఎస్ఐ అనిల్ కుమార్ రెడ్డి మరియు వారి సిబ్బందిని డీఎస్పీ గంగాధరం అభినందించారు.

## వెటర్నరీలో ముగిసిన బ్యాట్‌మెంటన్ టోర్నీ

**•బాలికల పోటీల్లో విజేతగా**

**రాయలసీమ**

**•బాలుర పోటీల్లో జేఎన్‌టియూ**



ప్రజాపాలన-యర్రగొండపాలెం: శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ తిరుపతిలో రెండు రోజుల ఆంధ్రప్రదేశ్ అంతర యూనివర్సిటీల షటిల్ బ్యాట్‌మెంటన్, సిఎం కప్ టోర్నీ ముగిసింది. బాల బాలికలకు విడివిడిగా పోటీలు నిర్వహించారు. మొత్తం 13 టీములు ఈ టోర్నీలో పాల్గొన్నాయి. బాలికల విభాగంలో కర్నూలులోని రాయలసీమ యూనివర్సిటి జట్టు విజేతగా నిలిచింది. శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటి జట్టు రన్నర్‌గా కడప జిల్లా ప్రొద్దుటూరులోని వైఎస్ఆర్ వెటర్నరీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న యర్రగొండపాలెంనకు చెందిన షేక్ నన్నిమతో పాటు వేదసంహిత, బాలమౌనిక, లలితలు నిలిచారు. అలాగే బాలుర విభాగంలో కాకినాడ జేఎన్‌టియూ వర్సిటి జట్టు విజేతగా, అనంతపురం ఎస్‌కె యూనివన్సిటి జట్టు రన్నర్‌గా నిలిచింది. విజేత జట్లకు శాప్ చైర్మన్ అంకమ్మ చౌదరి, శాప్ డైరెక్టర్ బి శ్రీధర్‌వర్మ చేతులు మీదుగా షీల్డ్‌లు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ అఫైర్స్ డీన్ సర్జన్‌రావు, అసోసియేట్ డీన్ నలిని కుమారి, ఓఎస్‌ఏ ఆర్‌వి సురేష్ కుమార్, పాలకమండలి సభ్యులు మురళినాద్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ జయచంద్ర, డైరీ టెక్నాలజి కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## యుటియఫ్ నూతన అధ్యక్షుడి ఎంపిక



ప్రజాపాలన న్యూస్ కురిచేడు 28.10.2018: కురిచేడు మండలంలోని టీచర్ల యూనియన్ యు.టి.ఎఫ్. శాఖకు అధ్యక్ష ఎన్నికలు తేది 28.10.2018 ఆదివారం నాడు స్ధానిక గుంటకనాసరరెడ్డి కళ్యాణ మండలపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యు.టి.ఎఫ్. మండల అధ్యక్షులు గా అన్నెం శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఇ. మాధవరావు ఎన్నికయ్యారు. ఆదివారం స్ధానిక ఈ సమావేశంలో ఇప్పటి వరకు యు.టి.ఎఫ్. ప్రధాన బాధ్యత వహించి గ్రూపు -2లో ట్రెజరీస్ మరియు అకౌంట్‌ల విభాగంలో హెచ్.ఒ.డి.గా ఉద్యోగం పొందిన కురిచేటి పవన్‌ను ఘనంగా సన్మానించారు. అలాగే మండలంలో యు.టి.ఎఫ్‌లో ప్రధాన బాధ్యతలు వహించి బదిలీ భాగంగా ఇతర మండలాలకు వెళ్లిన టీచర్లకు కూడా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో యు.టి.ఎఫ్. జిల్లా అధ్యక్షులు యస్. రవి, యం.పి.పి. యం. వెంకటరత్నం. తహశీల్దారు ఎ. శ్రీనివాసరావు, యం.ఇ.ఒ. వస్త్రాం నాయక్, మాజీ యం.ఇ.ఒ. శ్రీనివాసమూర్తి మరియు మండలంలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రన్న బీమా నగదు అందజేత



ప్రజాపాలన-యర్రగొండపాలెం: యర్రగొండపాలెంనకు చెందిన నార్ణపాటి వీరయ్య ఆదివారం గుండె నొప్పితో మరణించాడు. ఆయన చంద్రన్న బీమా పాలసీ కలిగి ఉండడంతో మట్టి ఖర్చుల నిమిత్తం నామినిగా ఉన్న ఆయన కుమారుడు నార్ణపాటి వంశికృష్ణకు రూ. 5 వేలు బీమా నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి ఏ కృష్ణయ్య, టిడిపి ప్రచార కార్యదర్శి నక్కా రాములు, బీమా మిత్ర వసుంధర తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ఓటర్లను చేర్పించండి



ప్రజాపాలన-యర్రగొండపాలెం: యర్రగొం డపాలెం నియోజకవర్గంలో 2,88,443 మంది జనాభా ఉండగా ప్రస్తుతం 1,86,514 మంది ఓట్లు ఉన్నాయని తహశిల్దార్ ఎం సుబ్బారావు తెలిపారు. ఆదివారం స్ధానిక తహశిల్దార్ కార్యాలయంలో ఓటర్ల చేర్పుపై రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఆ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 12 వేల ఓట్లు చేర్పించాల్సి ఉందన్నారు. అయితే ఇప్పటి వరకు 5,500 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ నెల 31వ తేది వరకు గడువు ఉన్నందున రాజకీయ పార్టీల నాయకులు ప్రత్యేక చొరవ తీసుకొని అర్హులైన వారిని ఓటర్లుగా చేర్పించేందుకు కృషి చేయాలని తెలిపారు. యర్రగొండపాలెం మండలంలో 69,361 మంది జనాభా ఉండగా 42,641 మంది ఓటర్లు ఉన్నారన్నారు. వారిలో పురుషులు 21,579 మంది కాగా స్త్రీలు 21,060 మంది ఉన్నారన్నారు. వీరితో పాటు ఇతరులు ఇద్దరు ఉన్నట్లు చెప్పారు. కాగా మండలంలో కొత్తగా ఐదు వేల మందిని ఓటర్లుగా చేర్పించాల్సి ఉందన్నారు. అయితే ఇప్పటి వరకు 1400 ఆన్‌లైన్ ద్వారా, 300 ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహశిల్దార్ బి రమాదేవి, టిడిపి నాయకులు షేక్ జిలాని, వైసిపి నాయకులు ఒంగోలు సుబ్బారెడ్డి, సిపిఎం నాయకులు షేక్ వలీసాహెబ్, సిపిఐ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య, బిఎస్‌పి నాయకులు రాచీటి ప్రసాద్‌లతో పాటు బిఎల్వోలు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతోనే గ్రామాభివృద్ధి



కొల్లిపర, అక్టోబర్ 28, ప్రజాపాలన : గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఎంపిడిఓ ఎం. విజయాలక్ష్మణ్ అన్నారు. మండల పరిధిలోని పిడపర్తిపాలెంలో గ్రామదర్శిని నిర్వహించారు. ప్రజల సమస్యలను అడిగి నమోదు చేసుకున్నారు. ఈసందర్భంగా విజయాలక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు సమస్యలు వుంటే అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలన్నారు. గ్రామాలను శుభ్రతగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. వీధిలైట్లు, పారిశుద్ధ్యం, త్రాగునీరుపై కార్యదర్శులు తగిన &శ్రద్ధ తీసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారిణి అన్నపూర్ణమ్మ, హౌసింగ్ ఏఇ జగన్మోహనరావు, ఆర్ఐ మూర్తి, ఇఓపిఆర్డి శ్రీనివాసరావు, డిఆర్డిఏ ఎపిఎం ఎస్‌పి. రాంబాబు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ ఎన్. సాంబశివరావు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ చంద్రన్న బీమాలో చేరాలి



కొల్లిపర, అక్టోబర్ 28, ప్రజాపాలన : అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ చంద్రన్న భీమాలో చేరాలని డిఆర్‌డిఏ ఎపిఎం ఎస్‌పి రాంబాబు పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్లిపర స్త్రీశక్తి భవనంలో డ్వాక్రా సంఘ యానిమేటర్లుకు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రాంబాబు మాట్లాడుతూ యానిమేటర్లు అందరూ గ్రూపు సభ్యులతో తెలియజేసి చంద్రన్నభీమాలో చేరని వారిని సభ్యులుగా చేర్పాల్సిన బాధ్యత ఉందన్నారు. అంతేగాక చంద్రన్న భీమాలో నమోదు కాని వారు అందరూ ఆయా గ్రామాలకు సంబంధించిన నమోదు బృందాలను సంప్రదించి నమోదు చేయించుకోగలరని చెప్పారు. ప్రస్తుతం సేవారుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, నమోదు కార్యక్రమం పూర్తయ్యాక చెల్లించాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో సిసిలు గోల్డామీర్, ప్రసన్నకుమార్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్యయత్నం

నరసరావుపేట, ప్రజాపాలన : మండలంలోని బసికాపురం గ్రామంలో ఆస్తి తగాదాల నేపథ్యంలో వివాహిత ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. బాధితురాలు ఎర్రగుంట్ల సుశీల తెలిపిన వివరాల మేరకు గత కొద్దికాలం క్రితం తన భర్త చనిపోయాడని ఉమ్మడి ఆస్తిలో తన భర్తకు రావలసిన వాటా తాలూకు పొలాన్ని భర్త సోదరులు కాజేసేందుక ప్రయత్నిస్తున్నారని, తన భర్త వాటా తనకు ఇవ్వాలని కోరగా తనను బెదిరిస్తున్నారని, దిక్కున్న చోట చెప్పుకోమని పరుష పదజాలంతో తిడుతున్నారని తెలిపింది. దీంతో మనస్తాపం గురైన సుశీల ఎలుకల మందు సేవించి ఆత్మహత్య యత్నానికి పాల్పడినట్లు తెలిపింది.

## సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలి



వినుకొండ: సిఐటియు వినుకొండ శాఖ 6వ మహాసభలు ఆదివారం ఘనంగా జరిగాయి. వినుకొండ పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన మహాసభలకు గుంజరి ఏసు అధ్యక్షత వహించగా సిఐటియు పశ్చిమ జిల్లా కార్యదర్శి డి.శివకుమారి, వినుకొండ డివిజన్ కార్యదర్శి కె.హనుమంతరెడ్డిలు ముఖ్య, విశిష్ట అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు మొదలుకొని అంగన్‌వాడిల వేతనాల సమస్యల పరిష్కారం వరకు సిఐటియు పోరాట ఫలితమే అన్నారు. రానున్న కాలంలో అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సంఘ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. కార్యక్రమంలో చిదంబరం, రంజాన్‌బీ, సిఐటియు నాయకులు పాల్గొని నూతన కమిటిని ఎన్నుకున్నారు.

# కళకళలాడిన హంసలదీవి సాగర సంగమం



ప్రజాపాలన కోడూరు అక్టోబర్ 27 కోడూరు మండలం హంసలదీవి సాగర సంగమం వద్ద పర్యాటకులు పెద్ద సంఖ్యలో కనిపించారు ఆదివారం సెలవుదినం కావడంతో యువకులు పిల్లలు సముద్ర తీరంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో స్నానాలు చేస్తూ కేరింతలు కొట్టారు కొందరు భక్తులు అమ్మవారి పాదాల వద్ద పూజలు నిర్వహించారు సముద్ర తీర ప్రాంతంలో



అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన ఉయ్యాలలు యువతను బాగా ఆకర్షించాయి పిల్లలు ఉయ్యాలలూగుతూ కేరింతలు కొడుతూ ఉంటే సముద్ర తీరం కళకళలాడింది పర్యాటకులకు తగిన జాగ్రత్తలు వివరిస్తున్న కోడూరు ఎస్సై ప్రియకుమార్ ఏఎస్ఐ వరప్రసాద్ మరియు మెరైన్ పోలీసులు

# కక్ష సాధింపుచర్యలకు పాల్పడుతున్న అధికారులు

## హర్డ్ జూనియర్ కాలేజి లెక్చరర్ నిర్మల కుమారి

నరసరావుపేట, ప్రజాపాలన : జనవరి నెలలో మేనేజ్‌మెంట్ వారు ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్‌గా అపాయింట్ అయిన తనపై అధికారులు నాపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని హర్డ్ జూనియర్ కాలేజి లెక్చరర్ కేవీవీ.నిర్మల కుమారి అన్నారు. స్థానిక ప్రకాష్‌నగర్‌లో ఆదివారం విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల కుమారి మాట్లాడుతూ గత సంవత్సరం హేమలత అనే ప్రిన్సిపాల్ రిటైర్ అయ్యారని, అనంతరం మేనేజ్‌మెంట్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్‌గా తనను నియమించారని తెలిపారు. అప్పటి నుంచి అధికారులు అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. రెగ్యులర్ ప్రిన్సిపాల్ నియమానికి సంబంధించిన డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించిందని, అయితే కొంతమంది అధ్యాపకులు మాకు సీనియారిటీ ఉందంటూ కోరును ఆశయించారని తెలిపారు. కోరులో ఈ విషయంపై కేసు నడుస్తున్నా అధికారులు మాత్రం ప్రిన్సిపాల్ పోస్టును మరొకరికి కట్టబెట్టాలని ప్రయత్నిస్తున్నారన్నారు. కోర్టు ఆర్డర్‌ను పక్కనపెట్టి ఆర్‌జెడి, ఆర్ఐఓ, ప్రత్యేక అధికారులు కళాశాల వద్దకు వచ్చి మరొకరికి ప్రిన్సిపాల్ పదవిని కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటికే ఎన్నోసార్లు షోకాజ్ నోటీసులు, మెమోలు ఇస్తూ మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, గత ఐదు నెలలుగా జీతాలు కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఏదో ఒక విధంగా, ఏదో ఒక మారుమూల ప్రాంతానికి బదిలీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు న్యాయం చేయాలని నిర్మల కుమారి కోరారు.

# వైకాపా, తెదేపా పోటాపోటీగా ఓటర్ల నమోదు శిబిరాలు



సత్తెనపల్లి , ఓట్ల విత్తనాలు ఏంటి,రాజకీయ రైతులేంటి అనుకుంటున్నారా.? వ్యవసాయ సీజన్ రాగానే రైతులందరూ దుక్కులు దున్నుకుని , విత్తనాలు చల్లడం ప్రారంభిస్తారు.అలాగే ఎన్నికల సీజన్ రాగానే నేతలకు ముందుగా గుర్తుకు వచ్చేది ఓటు చేర్పులు,మార్పులే. నాయకులకు ఓట్లే విత్తనాలు.., బ్యాలట్ బాక్సులే పంట పొలాలు..,. ఫలితాలే దిగుబడి...అందుకే వారు రాజకీయ రైతులు. సత్తెనపల్లిలో ఈ రాజకీయ రైతులు ఓట్ల నమోదు(సాగు)కు పోటా పోటీగా శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. తాలూకా సెంటర్‌లో వైకాపా, అమరావతి సెంటర్లో తెదేపా నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయగా, జనసేన ఇందుకు భిన్నంగా ఇంటింటికి తిరిగి ఓటరు నమోదు,ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తు జనంబాట పట్టారు.సత్తెనపల్లిలో ఎన్నికల సందడి కాస్త ముందస్తుగానే మొదలైనట్లుంది.

**శిబిరాలద్వారా 2 వేలకు పైగా ఓట్ల నమోదు.**

పట్టణంలో వైకాపా, తెదేపా, జనసేన పార్టీలు నిర్వహిస్తున్న శిబిరాల ద్వారా రెండువేల మూడువందలకు పైగా ఓట్లు నమోదు చేసినట్లు నాయకులు పేర్కొంటున్నారు. వైకాపా 1100, తెదేపా 850 ఓట్లు శిబిరాల ద్వరా నమోదు చేయించారు. ఓటరు లిస్టు ఫైనల్ అయిన తర్వాత ఈ ఓటర్లు అందరూ పోలింగ్‌బూత్‌కు వచ్చేలా చేయడం మరో ప్రక్రియ నేతల సామర్థ్యం మేరకు ఓట్లు పడే అవకాశం ఉంది.దీనికో మార్గం ఉంది. ఇంటింటికి తిరిగి ఓట్ల కొనుగోలు. ఇది పాత విధానం. ఇప్పుడు ఇలా ఒక్కో ఓటు కాకుండా గ్యారెంటీగా కూడా ఉండేలా సామూహిక ఓట్ల కొనుగోలు మెదలెట్టారు.మీ పది ఇళ్లకు మంచి నీటి బోరు వేస్తాం. మీ కాలనీకి ఇంతిస్తాం.అంటూ గుంపగుత్తగా ఓట్ల కోత కోస్తున్నారు. రానున్న ఎన్నికలలో ఓటరు అకౌంటుకు ఓటుకు నోటు బదిలీ అయినా ఆశ్చర్యపోనవసరం లేదు. మొత్తం మీద ఓట్ల సంఖ్యను బట్టే ఫలితాలు, మెజార్టీలు వస్తుంటాయి.ఎన్నికల ఒక్క రోజుకు ఓటరే దేవుడు.ఈ రోజు బ్రతికున్న మనిషి విలువ చాలా ఉంటుంది. ఓటు విలువను తెలియజేస్తూ ...నేను నా ప్రజలకు కత్తిని ఇవ్వడం లేదు..ఓటు హక్కు అనే వజ్రయుధాన్ని ఇస్తున్నానని అంబేద్కర్ ప్రకటించారు . ఈ ప్రజాయుధాన్ని ఎలా వినియోగిస్తారో ఓటరు మహాశయులకే తెలియాలి.

# ధర్మాగ్రహ దీక్షలను జయప్రదం చేయాలి



సత్తెనపల్లి, ప్రజాపాలన: అగ్రిగోల్డ్ కస్టమర్స్ , ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నవంబర్ 1,2 తేదీలలో విజయవాడ ధర్నాచౌక్ లో జరిగే అగ్రిగోల్డ్ బాధిత మహిళల "ధర్మాగ్రహ" దీక్షలను జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఐ పట్టణ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో అగ్రిగోల్డ్ బాధితులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టిన్, సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి నరిశేటి వేణుగోపాల్, ,గుంటూరు జిల్లా కార్యదర్శి కంబాల శ్రీనివాస్, ఎఐటియుసి జిల్లా.శ్రీనివాస్,కె.సుబ్బారాయుడు,కోటేశ్వరరావు, నారాయణమ్మ, జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

